# బీచి షికారు

రచయిత :— భావన్న.

★

లలిత : ఏమండీ! యివాళ బీచికిపోదామా?

శాస్త్రి : బీచిలో యేమున్నదే: ఎప్పుడు బీచి బీచి అని కలువరిస్తావు.

ల : వెళ్లేవాళ్ళందరూ యేముంటుందని వెళుతున్నారు?

శా. ఆ ఇసుకలోపడి పొర్లాట్టానికి పోతున్నారు_

ల. మనమూ అందుకే పోదాము_

శా, అలా పొర్లాడేబదులు ఇంట్లో భాగవతము చదువుతాను వినరాదూ?

ల. అబ్బ! ఎప్పుడూ భాగవతమోఅని కలువరిస్తారేగాని ఆడదాని సుఖాన్నిగురించి ఆలోచించనే ఆలోచించరు. యిదెక్కడ మగవారోవబ్బ! ఆ రామారావుగారు చూడండి, యెక్కడికి వెళ్లినా పెళ్లాన్ని వెంటవేసుకుని వెళుతూ ఉంటాడు దేనికైనా నోచుకుని వుండాలి, మిమ్మల్ని లాభమేమిటి మావాళ్ళననాలి గాని

శా : అయితే నిన్ను నడుములో చేయివేసి తీసికెళ్ళమంటావా? సిగ్గూ భిడియం లేకపోతేసరి సంసారస్త్రీలకు తగిన పనులేనా ఆవిధముగా బజారులో తిరగటం- అయినా యీకాలపు ఆడవాళ్లకు మరీవచ్చిందిలే పోయేకాలం_ విడిగా రమ్మంటే వస్తానేమోగాని, చంకలోనూ, నడుముమీద చేయి వేసుకు తీసుకెళ్ళండంటే మటుకు నేనురాను_

ల ; అమ్మయ్యా బ్రతికాను! ఏదోవిధముగా వస్తానన్నారు అదేచాలు_ అయితే బయలుదేరండి అహహ వుండండి ఒక్క నిమిషము- ఈచీర విడిచేసి వస్తాను-

శా: అయితే నేనురాను, నీవు చీరవిడిచేసి మొండిమొలతో వస్తావుటే? సిగ్గు. సిగ్గు చాలు నీబీచి షికారు.

ల. కాదండి, ఈ చీరవిడిచి మొన్న మావాళ్లు నా చెల్లెలు శోభనానికిపెట్టిన వాయిలు సిల్కుచీర కట్టుకుని వస్తానండి ఇంతలోనే గాబరా పడతారే?

బ్రతికించావు నాకేం తెలుసు- నీ భాషలోని అర్ధము- చీరవిడిచి వస్తానుండమంటే మొండి మొలతో వస్తావేమో ననుకున్నా.

ల : మీది మరీ విచిత్రమండీ? చక్కలిగిలి లేనివాళ్ళకు కూడ నవ్వు తెప్పిస్తారు_

శా : ఇక్కడే మొదలుపెట్టావు బీచితంతు. త్వరగా చీర సింగారించు!

ల : ఇదిగో అయిదు నిముషాల్లో వచ్చేస్తున్నాను (అని గదిలోకి పోవును)

(అయిదు నిముషాల తరువాత)

శా ; ఇంకా కాలేదాఅలంకారము. నేనుపోయి బస్సు స్టాండువద్ద నిలుచుంటాను- నీవు వచ్చేసెయ్యి.

ల. ఏమిటా తొందర! మహాతీసికెళ్ళేవాళ్ళకైనా తగదు-

శా : అదుగో బస్సుకూడా వచ్చేసింది! త్వరగా యెక్కు- లేకపోతే చోటు దొరకదు.

ల : బస్సు ఆగనీయండి యెక్కుదాం

శా : వెధవ సణుగుడూ నువ్వూ? ఎప్పుడూ యింతే, వచ్చుకాళ్ళ పెద్దమ్మవు? (అంటూ బస్సెక్కును)

ల: అయ్యో! నన్నుగూడా యెక్కనీయట్లేదు. మూవారు ముందు యెక్కారు.

కండక్టరు: ఎడమిల్లే అమ్మా ఎడమిల్లే?

ల ఏమండోయ్ యీ అబ్బాయ్ నన్నెక్క నివ్వటంలేదు!

శా: నేనుకూడా దిగుతున్నానులే (అని శాస్త్రి దిగబోతాడు)

ఒక పెద్దమనిషి యెన్నాంగో. నీవుకారుంగో వాన్ యెరంగిపోరేం? కండక్టర్! అందమ్మాకు యెడం కుడు.

కం: ఎరంగమ్మా. శీఘ్రం ఎరంగు.

శ: ఈసీటులో నేనుకూర్చొవి లేచానయ్యా యీజాగా నాది!

కొత్తమనిషి: యారయ్యా నీ! ఇందమాదిరి పేసకూడదు. నీయెరంగి పూడ్చినావనుకుంటి నను కెన్నా తెరియుం.

శా: కండక్టర్! ఇటు చూడవయ్యా నా సీటు నాకివ్వమంటే ఇవ్వడు.

కం; నిలుచుకు వుండిమయ్యా! శెంత పోద కూడాదు.

ల: (రహస్యంగా) అబ్బ వూరుకోండి కాసేపు నిలబడండి- బస్సులో అందరూ నవ్వుతున్నారు.

శా: చంకలో పిల్లేదే?

ల: అయ్యో నాతెలివి మండ. గదిలో నిద్రపోతున్నదండి.

శా; కండక్టర్! హోల్డాన్!

కం; ఇంగిల్లే—నెక్స్టాప్.

శా: (భార్యతో) నాకుతెలుసు నీవు ఇంతపని చేస్తావని- నేనుచెబితే విన్నావా? భాగవతం చదువుతావంటే వీధి షికారన్నావు- అయ్యయ్యో గదిలోపిల్ల ఉక్కిరి బిక్కిరి అయిపోయిందో యేమో?

ల: ఏమీ అవదులెండి? మీకు చాద స్తంగాని ఇందాకనేగా పాలిచ్చి పడుకోబెట్టేను.

శా: అఘోరించలేక పోయావ్. బస్సుఎక్కు తొందరగా పోదాం.

ల అయ్యో యెక్కుతుంటే యేమిటా తొందర.

* * *

శా. దిగు తొందరగా.

ల; ఏమిటా వురుకులు పరుగులు.

శా; నాచిట్టితల్లి యేం చేస్తున్నదో?

ల; ఇంకా నిద్రలేచి వుండదు. (అంటూ తలుపు తీయును.

శా; త్వరగా చూడు. వుయ్యాలలో వున్నదో లేదో?

ల: మరీ ఛాందసులండీ మీరు. నాచిట్టితల్లి ఆడుకుంటున్నది చూడండి-

శా; ఔను నేను ఛాందసుడివి, నీవు చలాకివి అంటేవా (అని లలితబుగ్గమీద చిటికవేస్తాడు)

---

'నేరమూ శిక్ష' ఈవారం కారణాంతరాలవల్ల ప్రచురించలేదు.

ఆనందవాణి